తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం

04 ఆగష్టు 2026

పేజీలు : 8

## స్థానిక యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి, పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి, ఆగస్టు 03 (జనంసాక్షి) :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా శివకిరణ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ×'మన ఊరు?మన కోచింగ్ సెంటర్'× ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్‌ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు.మంథని క్యాంపు కార్యాలయంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పరిశ్రమల అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమం ×'ప్రాజెక్ట్ షైన్'× కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు.'మన ఊరు?మన కోచింగ్ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత పూర్తిగా వినియోగించుకోవాలని, రాబోయే మూడు నెలలు జీవితాన్ని మార్చే కాలంగా భావించి స్పష్టమైన లక్ష్యంతో సిద్ధం కావాలని సూచించారు.కోచింగ్ సెంటర్‌లో అత్యుత్తమ శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, వసతి, భోజన సౌకర్యాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 గంటలు క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం వరకు తన బాధ్యత అని, ఉద్యోగం సాధించడం మాత్రం వారి సంకల్పం, కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తాను దారి చూపగలనని, కానీ విజయాన్ని అందుకునేది వారి కృషి ద్వారానేనని అన్నారు. వచ్చే మూడు నెలలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మంచి ఆలోచనలతో, క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధిస్తే వారి కుటుంబాల్లో ఆనందం నింపినట్లవుతుందని, అదే తనకు నిజమైన సంతృప్తి అని తెలిపారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్సిసి కెడట్లతో ఘనంగా హరితహారం

### చెట్లను పెంచడం ప్రాథమిక విధి .. చెట్టు మానవాళికి గొప్ప వరం

### చెట్లను పెంచడం ద్వారా కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టగలుగుతాం

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 3 (జనంసాక్షి) :** మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ప్రతి క్యాడట్ల ప్రాథమిక బాధ్యతని, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ఎన్సిసి క్యాడెట్లు ఆదర్శంగా నిలుస్తున్నారని, తెలుపుతూ క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యతలకు ప్రతీకమైన ఎన్సిసి క్యాడెట్లు హరితహారాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరికి చెట్ల పెంపకం గురించి సమాచారం ఇవ్వాలని గుర్తు చేస్తూ మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రతి క్యాడెట్ ప్రకృతిని కాపాడడం అంటే దేశాన్ని కాపాడమనే భావనతో ఎన్సీసీ కెడేట్లు సేవలందిస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొనియాడారు. హరితమే మన బలం – పర్యావరణమే మన సంపద, దేశభక్తితో పాటు ప్రకృతి భక్తిని కూడా పెంపొదిద్దాం అనే నినాదాలు చేసి ఆలోచింపచేశారు. చెట్లను పెంచడం వలన అనేక వనరులు మనకు కలుగుతాయని, అభివృద్ధి చోటు చేసుకుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షించాలని, అభివృద్ధిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఎఎన్ఓ సందీప్ సింగ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే వారం నుంచి మండల, డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి వినతులు : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 3 (జనం సాక్షి )** జిల్లా ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా, వచ్చే వారం నుంచి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమకు సమీపంలోని మండల లేదా డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి వినతులు, ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ప్రజలు అనవసరంగా జిల్లా కేంద్రానికి ప్రయాణించి ఇబ్బందులు పడకుండా, స్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలో అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక పరిస్థితులు లేదా తప్పనిసరి అవసరం ఉన్న సందర్భాల్లో మాత్రమే జిల్లా కేంద్రంలో వినతులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

- ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి
- విరామ సమయంలో ఆటలు ఆడాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 03 (జనంసాక్షి);** విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్ లో బియ్యం,పప్పులు,గుడ్లు ఇతర నిలువ పదార్థాలను పరిశీలించారు.ఉపాధ్యాయులు,సిబ్బంది హాజరుపై ఆరా తీశారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని,చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రతి సబ్జెక్టులోని అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని పేర్కొన్నారు.ఇప్పుడు ప్రణాళిక ప్రకారం చదివితే భవిష్యత్తు లో ఎంతో మేలు చేస్తుందని వివరించారు.విరామ సమయంలో విద్యార్థులు ఆటలు ఆడాలని సూచించారు.





## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### 121 ఫిర్యాదులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 జనంసాక్షి** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. సహేతుక వివరణలతో కూడిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద వాల్గొట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు కార్యక్రమం



**సిరికొండ, ఆగస్టు 3 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు కర్ణం పోసాని దశరథ్ మరియు సూరా నరసవ్వ దశరథ్ ఇళ్ల నిర్మాణాలకు సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తలకట్ల రాము, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజు, కాంగ్రెస్ నాయకులు జగిరపు నర్సారెడ్డి, రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు విజన్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక




**హనుమకొండ ఆగస్టు 3 (జనం సాక్షి)**శనివారం డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజియన్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన ఆథెటిక్స్ పోటీలలో రేకుర్తిలోని విజన్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో బంగారు , వెండి , కాంస్య పతకాలు సాధించడం పట్ల స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. . అండర్ -8,విభాగంలో ఎ. శృతిక 200,60 మీటర్స్ లో బంగారు పతకం, కాంస్య పతకాలు,+. అయాన్ లాంగ్ జంప్ లో బంగారు పతకం సాధించారు. అండర్ -10 విభాగంలో దీ. శివాన్స్ 200,60 మీటర్స్ లో వెండి పతకంలు సాధించాడు.అండర్ -12 విభాగంలో +.సాయి తేజ షాట్ పుట్ లో కాంస్య పథకం, =.అద్వైత రెడ్డి 400 మీటర్స్ లో కాంస్య పథకంలు గెలుపొందడం జరిగింది. ఈ విద్యార్థులు ఆగస్టు 7 ,8 తేదీలలో హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణి వెంకట్ , ఇంచార్జ్ ప్రతిభ భారతి, పి .డి. శివ సాయి, వరుణ్ కుమార్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న 4వ వార్డు కౌన్సిలర్ సమీనా మన్నాన్



**బోధన్, ఆగస్టు 3 ( జనంసాక్షి ) :** ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బోధన్ పట్టణం లోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ సమీనా మన్నాన్ మాట నిలబెటు ్టకున్నారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహా దారు పీ. సుదర్శన్ రెడ్డి సార్ ఆదేశాల మేరకు, కౌన్సిలర్ అబ్దుల్ సమీనా మన్నన్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించడం జరిగింది. ఎలక్షన్లో హామీ ఇచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, ట్రాన్స్ కో డీఈ ముక్త్యార్ కు ఆదేశాలు ఇవ్వడంతో నర్సాపూర్‌లో పోల్స్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. ప్రజల సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి ప్రత్యేక కౌన్సిలర్ తోపాటు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6 నుంచి 14 వరకు సీపీఐ జిల్లా ప్రచార యాత్ర




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 03, ( జనం సాక్షి )**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార యాత్ర నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రకటించారు. సోమవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బండ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు భారీగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వాలన్న డిమాండ్ ఇప్పటికీ నెరవేరలేదని, విద్య, వైద్య రంగాలు కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి పిలుపు మేరకు జిల్లాలో చేపట్టనున్న ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్యతో పాటు పలువురు మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సార్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకొని



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి)**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమంలో భాగంగా గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిన నేపథ్యంలో, ప్రతి అర్హ ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పిలుపునిచ్చారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సార్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన అదనపు గడువును ప్రతి దీూూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదైందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో దీూూలు మరింత అప్రమత్తంగా పనిచేస్తూ కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లోని పొరపాట్ల సవరణ, తొలగింపులకు సంబంధించిన అభ్యంతరాల పరిశీలన, అవసరమైన పత్రాల ధృవీకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో అమూల్యమైనదని, ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, మండల కాంగ్రెస్ నాయకులు, దీూూలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంగిపోతున్న చిన్న కల్వర్టు అధికారుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న ప్రమాదం



సిరికొండ, ఆగస్టు 03 (జనం సాక్షి):సిరికొండ మండలం పందిమడుగు గ్రామ పరిధిలోని తెల్లపలుగు తండా శివారులో ధూమ్ నాయక్ పొలం సమీపంలోని ఆర్‌డబీ రోడ్డుపై ఉన్న చిన్న కల్వర్టు గత మూడు సంవత్సరాలుగా క్రమంగా కుంగిపోతుండడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు కింద భారీగా నీటి ప్రవాహం రావడంతో రోడ్డు బలహీనపడుతూ ప్రమాద కరంగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు వ్యవసాయ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తుం డటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపి స్తున్నారు. ఒకవైపు వర్షాకాలంలో ప్రజలకు రహదారులపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, ఎమ్మెల్యేలు అధికారులను ఆదేశిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాతే అధికారులు వచ్చి అంచనా వేయడం తప్ప, ముందుగానే మరమ్మతులు చేపట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా 5వ వార్డు సభ్యుడు బెక్కం రమేష్ రామ్ మాట్లాడుతూ, ఆర్‌డబీ శాఖ అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న కల్వర్టు, రోడ్డుకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగేలోపు అధికారులు చొరవ చూపి ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రెస్ నేతల పోటీ

**ముత్తారం ఆగస్టు3(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రకటిం చనున్న నామినేటెడ్ పదవులపై ముత్తారం మండల కాంగ్రెస్ నాయకుల్లో ఆశలు పెరిగాయి. పార్టీ కోసం ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న నాయకులు, కార్య కర్తలు తమ సేవ లను గుర్తించి నామి నేటెడ్ పదవులు కేటాయి ంచాలని అధిష్టానం దృష్టిని ఆకర్షించే ప్రయ త్నాలు వేగ వంతం చేశారు. మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో పార్టీ ముఖ్య నేతలను కలిసి తమ అభ్యర్థిత్వాన్ని వినిపిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో పార్టీ విజయం కోసం శ్రమించిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని, సామాజిక సమీకరణలు, పార్టీ పట్ల విధేయత, ప్రజాసేవను పరిగణనలోకి తీసుకుని పదవులు కేటాయిం చాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే వివిధ కార్పొరేషన్లు,కమిటీలు, సలహా మండళ్లకు నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్న నేపథ్యంలో ఆశావహులు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ముత్తారం మండలానికి తగిన ప్రాధాన్యం లభిస్తుందనే ఆశాభావాన్ని కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. మండలంలో ఆశావ హులుగా ఉన్న పలువురు నాయకులు ఇప్పటికే పార్టీ అధిష్టానాన్ని కలిసి తమ సేవలను వివరించి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

## ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలింపు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**గన్నేరువరం,ఆగస్టు03(జనంసాక్షి):**గన్నేరు వరం మండలం గుండ్లపల్లి ఎక్స్ రోడ్ దగ్గర తిమ్మాపూర్ మండలం రేణికుంట వాగు నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూ సిద్దిపేటకు వెళుతున్న బొలెరో (పికప్) వాహనాన్ని గన్నేరువరం పోలీస్ వారు సోమవారం పెట్రోలింగ్ చేస్తూ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి, బొలెరో (పికప్) వాహనం డ్రైవర్, యజమాన్యం లపై ఎస్సై జి. నరేందర్ రెడ్డి కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

### జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం



**జమ్మికుంట, ఆగస్టు 03 (జనం సాక్షి):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్, వావిలాల, గంగ్రపల్లి గ్రామాలలో సోమవారం హుజూరాబాద్ ఎ సి పి మాధవి ఆధ్వర్యంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హుజూరాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది తో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా 20 సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపై చలాన్లు వేసారు. అలాగే విలాసాగర్ వావిలాల గ్రామాలలో అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏ సి పి మాధవి తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హుజూరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది మూడు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలి



మల్లాపూర్ ఆగస్టు 03(జనంసాక్షి) గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో కూడిన ప్రణాళికలను రూపొందించేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై సాతారం గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వర్షాభావ పరిస్థితులు, ఎల్-నినో ప్రభావం వల్ల ఏర్పడే నీటి కొరతపై చర్చించి, వ్యవసాయం, తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీటి పొదుపు .వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా, కలరా వంటి వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారం తినాలని ఆరోగ్య సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, జిపిఓ ప్రసాద్ వార్డు సభ్యులు, మరియు వ్యవసాయ,హెల్త్, సరిత, హనుమంతు,పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై చర్యలు తీసుకోవాలి



**సిరిసిల్ల ఆగష్టు 3 (జనం సాక్షి)** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో పదేపదే చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల ప్రాణాలను రక్షించేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కోరారు. ఈ మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.. గురుకుల పాఠశాలల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటు వంటి ఘట నలు పున రావృతం కావడం ఆందోళన కరమని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలను కాపాడేలా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు. ఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్. మల్యాల ప్రవీణ్. శశి. విష్ణు. వరుణ్. ఆదిత్య. ఋషి కుమార్. వివేక్. సిద్ధార్థ. రాకేష్. మహేష్. అనీష్. అబి తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన అంగన్వాడి సెంటర్



**సారంగాపూర్, ఆగష్టు 3 (జనం సాక్షి):** సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి నాలుగు సెంటర్ మహిళాభివృద్ధి శిక్షణ సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగష్టు 1 నుండి ఆగష్టు 7 వ తేది వరకు వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలను అన్ని అంగన్వాడి కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, పుట్టిన ప్రతి బిడ్డ కు గంటలోపు తల్లి పాలు పట్టించాలని, ఇలా పాలు పట్టించడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని మరియు బిడ్డ జీవిత కాలం కూడా



ఆరోగ్యవంతంగా ఉండేలా ఈ పాలు తోడ్పడతాయి అని తెలిపారు. అదేవిధంగా ఆరు నెలల వరకు కేవలం తల్లుపాలు మాత్రమే బిడ్డకు పట్టించాలని ఏ ఇతర ఆహార పదార్థాలు మరియు తేనే, నీళ్లు ఇవ్వకూడదని తల్లులకు వివరించి చెప్పారు. అదేవిధంగా ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారంతో పాటు బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లి పాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది . ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా బిడ్డతో పాటు తల్లికి కూడా ఆరోగ్యం ఎంతో బాగుంటుందని తల్లి బరువు పెరగకుండా ఉండొచ్చని, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం ఎక్కువగా ఉండేలా తోడ్పడుతుందని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు సురేందర్, ఏ సి డి పి ఓ మౌనిక, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సూపర్వైజర్ లత, అంగన్వాడి టీచర్, ఆయా తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రావుట్ల జెడ్పీ ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ మంజూరు



**సిరికొండ, ఆగష్టు 03 (జనం సాక్షి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం రావుట్ల గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ మంజూరు కావడంతో, ఇందుకు విశేష కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ విజయ మేడంను గ్రామ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) చైర్మన్ రమేష్, వార్డు సభ్యుడు సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో విజయ మేడంకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిం చడంలో ప్రిన్సిపాల్ విజయ మేడం నిరం తరం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని కొనియాడారు. ప్రీ ప్రైమరీ మంజూరు కోసం ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన ప్రతిపాదనలు సమర్పించి నిరంతరం కృషి చేయడం వల్లే ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ మంజూరు కావడంతో గ్రామంలోని చిన్నారులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు,భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విజయ మేడం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్య యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని ప్రిన్సిపాల్ విజయ మేడంకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోతుగల్ విద్యార్థికి ఐఐటీ పాట్నాలో సీటు

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ముస్తాబాద్,జూలై 03(జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కేసుగాని ప్రణయ్ దేవ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) పాట్నా కాలేజీలో సీటు సాధించాడు .కేసుగాని దేవయ్య పరమేశ్వరి దంపతుల చిన్న కుమారుడు ప్రణయ్ దేవ్ మహారాజ్ చిన్నప్పటినుండి చదువులో ప్రతిభ కనబరుస్తూ మే నెలలో జరిగిన జేఈఈ అడ్వాన్స్డ్ ఎగ్జామ్స్ -2026 జాతీయస్థాయిలో 484 వ ర్యాంక్ సాధించి ఈ సీటు పొందడం పట్ల ప్రణయ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. దేవయ్య వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుండే చలాకీగా ఉండడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి అనేక ఇబ్బందులు అనుభవించి కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉపాధ్యాయునిగా తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. చదువుతోనే జ్ఞానం, విలువ,గౌరవం వస్తుందని వారి పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ చదువుపై మక్కువతో చదివేలా ఆసక్తి పెంచారని వారి బంధువులు తెలిపారు. గతంలో ఇదే పరీక్ష రాసి మంచి ర్యాంకు సంపాదించిన దేవయ్య పెద్దబ్బాయి ప్రజ్వల్ దేవ్ కేరళ రాష్ట్రంలోని ఎన్ఐటి ఇంజనీరింగ్ కాలేజీలో సీటు సాధించాడు. ఇద్దరు అబ్బాయిలు చదువులో మంచి ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నతమైన కాలేజీ లలో సీటు పొందినందుకు తండ్రి లాగే బాగా చదువుతున్నందుకు పోతుగల్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 : (జనం సాక్షి )**ప్రజలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీసు సేవలను వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. సోమవారం ఆయన పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిర్యాది దారుల నుండి 30 ఫిర్యాదులను స్వీకరించినట్టు తెలిపారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని లిగౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి



**హుజురాబాద్,ఆగస్టు3(జనం సాక్షి)**ఇంట్లో ఎవరికైన ఏదైనా జరిగితే ఎక్కడ ఉండాలో దిక్కు తోచని ఆ కుటుంబాలకు చేయూత అందించాలని, మున్సిపల్ పరిధిలో నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో తమ వార్డు లో సొంత ఇల్లు లేని పేద ప్రజలకు ఇండ్లు కేటాయించాలని 26 వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య వినతి పత్రం అందచేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి తోపాటు మున్సిపల్ కమిషనర్ కు వార్డు లో అద్దె ఇళ్ల లో నివాసం ఉంటున్న పలువురు పేర్ల తో కూడిన దరఖాస్తు ను ప్రజావాణి లో అందచేశారు. తమ వార్డు లో 45 మంది గత ప్రజాపాలన లో భాగంగా దరఖాస్తు చేసుకోగా అందులో 20 కుటుంబాలకు చెందిన వారు అద్దె ఇండ్ల లో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని ఆమె పేర్కొన్నారు. గతం లో భూములు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నుండి సూచిస్తుందని కొంత మంది నీ తోలగించే ప్రయత్నం చేయడం తగదన్నారు. తాతలు ముత్తాతల నుండి ఉన్న భూములు, ఇండ్ల ను అర్హులైన లబ్ధిదారుల పై సొంతంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని పేర్కొనడం తగదన్నారు. స్థానిక వార్డు లో వార్డు సభలు నిర్వహించడం తో పాటు అధికారులు స్వయంగా దరఖాస్తు దారుల ఇండ్ల ల్లోకి వచ్చి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు లో సభ నిర్వహించి ప్రజల్లో అర్హుల కదా! నిర్ధారించాలని కోరారు.నిజమైన లబ్ధిదారుల కు న్యాయం చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. తాము పేర్కొన్న దరఖాస్తు దారులకు ఎలాంటి ఇండ్లు, స్థలాలు లేవని స్పష్టం చేశారు. ఇందుకోసం వార్డు సభ నిర్వహించాలని ప్రజల సమక్షంలో దర్యాప్తు చేపట్టాలని కోరారు. 26 వార్డు లో ఇండ్లు స్వంతం గా ఉంటే మున్సిపల్ లో ఇల్లు, నల్ల పన్నులు చెల్లించే పేర్లు మున్సిపల్ సిబ్బంది అధీనం లో నీ ఉంటాయని, కనీసం ఆ కుటుంబాల పేర్ల మీద ఎక్కడైనా విద్యుత్ బిల్లు లు చెల్లించిన ఎంపిక లో పేరును తొలగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం లో కూడా ఎలాంటి సెంట్ భూములు లేవని, రాష్ట్రం లో, దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఎలాంటి భూములు, ఇండ్లు, ఆస్తులు లేవని వీరి పేర్ల పై అఫిడవిట్ ఇవ్వడమే గాకుండా వారి పేర్లపై ఏమైనా ఉంటే స్వాధీనం చేసుకోవాలని వినతి చేయడం జరిగింది. తను వార్డు ప్రజల మన్నన తో 4 సార్లు ఒకే వార్డు నుండి వార్డు సభ్యులు గా కౌన్సిలర్ గా గెలుపొందామని నిజమైన అర్హులు ఇండ్లు కోల్పోవద్దని అధికారులకు వినతి చేయడం జరిగింది. తాము ఇచ్చిన వినతి పై స్పందించకుండా ఉండి, అర్హులకు ఇండ్లు రాకపోతే లబ్ధిదారుల ముందే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తామని ఆర్డీవో కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో పేర్కొనడం జరిగింది. కావున రెవిన్యూ, మున్సిపల్ అధికారులు వార్డు లో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని విచారణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితేల ప్రణవ్ బాబు, చైర్మన్ రోంటాల సుమలత గార్ల కి వినతి పత్రం అందచేశారు.

## గంభీరావుపేటలో బీఆర్ఎస్వీ ధర్నా



**గంధరావు పేట ఆగస్టు 3 జనం సాక్షి;** విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలలో జాప్యం జరుగుతోందని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ కూడా నెరవేరలేదని ఆరోపించారు. వెంటనే హామీలను అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధిపల్లెలో ఇంటింటికి మొక్కలు పంపిణీ



**కమాన్‌పూర్, ఆగస్టు 03, (జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ మండలంలోని సిద్ధిపల్లె గ్రామపంచాయతీలో సోమవారం గ్రామ ప్రజలకు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి, ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, పంచాయతీ కార్యదర్శి జంజర్ల అమల పాల్గొని ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలను పెంచడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో టిహెచ్ఆర్ పంపిణి తల్లిపాల వారోత్సవాలు



**మల్యాల ఆగస్టు 3 (జనం సాక్షి)**ముత్యంపేట గ్రామంలోని 3 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం టిహెచ్ఆర్ పంపిణి,తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం ఆహారం గురించి,తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లావణ్య, హెచ్ఎం రాజు,టీచర్ తాళ్ల శోభారాణి అంగన్వాడి సిబ్బంది తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ ఏరియా బెస్త సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9న గంగమ్మ తల్లి బోనాలు



**యైటింక్లైన్ కాలనీ, ఆగస్టు 3 ( జనంసాక్షి )** :రామగుండం కార్పొరేషన్ ఏరియా బెస్త సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గంగమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు, రాసాకట్ల సామమూర్తి తెలిపారు.సోమవారం ఎనిమిదవ కాలనీ ప్రెస్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖని బెస్త సంఘం కార్యాలయం నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమవుతుందని చెప్పారు.రామగుండం కార్పొరేషన్ పరిధిలోని బెస్త సంఘానికి చెందిన ప్రతి కుటుంబం నుంచి మహిళలు బోనాలతో పాల్గొని గంగమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లికి బోనం సమర్పించాలని కోరారు. ఈ పవిత్ర మహోత్సవంలో బెస్త సంఘ సభ్యులు, మహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారుడు తాడబోయిన రామకృష్ణ, మాదర బోయిన కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 3, ( జనం సాక్షి )** ఎస్సారఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘన సన్మానం కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అధ్యాపకులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ కళాశాల ఉపాధ్యా యుల సంఘం (టిజిసిజిటిఏ) రాష్ట్ర అధ్య క్షుడిగా ఏకగ్రీ వంగా ఎన్ని య్యారు. ఈ సందర్భంగా కళాశాల టిజిసి జిటిఏ యూనిట్ ఆధ్వర్యంలో అభి నందన సభ నిర్వ హించి ఆయ నను ఘన ంగా సన్మాని ంచారు.కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య కలువ కుంట రామకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణలోని 33 జిల్లాల మద్దతుతో ఏకగ్రీవ ఎన్నిక సాధించడం విశేషమని, ఇది డాక్టర్ సురేందర్ రెడ్డి నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. టిజిసిజిటిఏ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు టి. రాజయ్య మాట్లాడుతూ ఈ విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య ఐక్య కార్యాచరణ సమితి అదనపు కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ, ఘన చరిత్ర కలిగిన ఎస్సారఆర్ కళాశాల అధ్యాపకుడు రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎన్నిక కావడం సంతోష కరమన్నారు. స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి మాటా డుతూ, ఈ కళాశాల పూర్వ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకొ చ్చిందన్నారు.సన్మా నానికి స్పందించిన డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, 2013లో ప్రారంభమైన తన సంఘ ప్రస్థానం రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు చేరడం ప్రాథమిక సభ్యుల విశ్వాసం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిజిసి జిటిఏ ప్రాథమిక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో కళాశాల అధ్యా పకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోతారంలో పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్

**ముత్తారం ఆగస్టు03(జనంసాక్షి)**ముత్తారం మండలం పోతారం గ్రామంలో గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో సోమవారం సర్పంచ్ ఊట్ల చరణ్ ఆధ్వర్యంలో డ్రైనేజీల పూడిక తీత పనులు చేపట్టారు.అలాగే గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## ఉల్లంపల్లి గ్రామసభలో కీలక తీర్మానాలు



**చిగురుమామిడి ఆగస్టు 3(జనంసాక్షి):** ఉల్లంపల్లి గ్రామ పంచా యతీ కార్యాల యంలో సోమ వారం సర్పంచ్ అలువాల శంకర్ అధ్య క్షతన నిర్వహి ంచిన గ్రామసభలో గ్రామాభి వృద్ధి ప్రజా సంక్షేమానికి సంబం ధించిన పలు కీలక తీర్మా నాలను ఏకగ్రీ వంగా ఆమోదించారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 20శాతం ప్రజల భాగస్వామ్యం 80శాతం బాలవికాస్ సంస్థ సహకారంతో గ్రామంలో ఆర్.ఓ.మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని,గ్రామంలో ఉన్న 600కు పైగా పాడి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు వెటర్నరీ ఆసుపత్రి, పెరుగుతున్న జనా భాకు అను గుణంగా ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు కొల రజిత, కానవేని రజినీ కాంత్ పంచాయితీ కార్యదర్శి జ్యోతి,జశీ శ్రీలత,పద్మ, శారద,జమున, లక్ష్మణ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇంటింటికి మొక్కలు పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు03(జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ చేయడం జరిగింది గ్రామంలోని ప్రతి ఒక్కరూ కచ్చితంగా మొక్కల్ని పెంచాలని మొక్కలను జాగ్రత్తగా చూసు ఎకుంటూనే రాబోవు కాలంలో మనకు అవి ఆరోగ్యాన్ని కాపాడడం కాకుండా మంచి ఆక్సిజన్ ను అందిస్తాయని మన ప్రాణాలను కాపాడే వృక్షాలను మనం కూడా కాపాడుకోవాలని గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ యువత కూడా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని యువకులు కూడా ప్రతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ అబి వృద్ధిలో తోడ్ప డాలని కోరడ మైనది ఇంట ింటికి మొక్కలు నాటుదాం ,మన ఆరోగ్యాన్ని కాపాడు కుందాం మన భవిష్యత్తు తరాలకి ఆక్సిజన్ ని అందిద్దాం

## గాగిరెడ్డిపల్లిలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**చిగురుమామిడి ఆగస్టు3 (జనంసాక్షి):**చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమన్ని ఉద్దేశించి సర్పంచ్ కవిత మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7వరకు నిర్వహిస్తారు.దీని ముఖ్య ఉద్దేశ్యం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మంచి శుభసూచికం ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా ప్రోత్సహించాలని తల్లిపాల యొక్క ప్రయోజనాలుపుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలు (కొలస్ట్రం)శిశువుకు మొదటి టీ కాలా పనిచేస్తాయని శిశువు రోగనిరోధక శక్తిని పెంచుతయాని సరైన ఎదుగుదల,మెదడు అభివృద్ధికి తోడ్పడతాయని మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ఉత్తమం అని అన్నారు.తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తల్ల బిడ్డ అనుబంధం బలపడుతుంది అని కొనియాడారు.అదే విధంగా తల్లి పాలు బిడ్డకు తొలి హక్కు అని ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు నాంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల్ల కవిత,ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్, గట్టు మంజులా,మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి సంపత్,ఏఎన్ఎం సరస్వతి అంగన్వాడీ టీచర్ పద్మ మహిళా సమాఖ్య సిఎలు రమ,లత,గట్టు సంపత్, శ్రీనివాస్,రవి,తిరుపతి, కొమురయ్య అదేవిధంగా గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### ఏడుగురు అరెస్టు రూ.35,200 స్వాధీనం



**రామగిరి, ఆగస్టు 03 (జనం సాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి నాగేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.35,200 నగదు, 52 పేక ముక్కలు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. నాగేపల్లి గ్రామంలోని ఓ నివాస గృహంలో నగదును పందెంగా పెట్టుకుని పేకాట నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో రామగిరి పోలీసులు ఆగస్టు 2 రాత్రి ఆకస్మికంగా దాడి చేపట్టారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న నగదు, పేక ముక్కలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పేకాట, జూదం, మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ మద్యం తయారీ, గుట్కా అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల పై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతోనే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వ్యక్తిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



**రాయికల ఆగస్టు 03(జనం సాక్షి ):** రాయికల్ మండలానికి చెందిన బోడి నాగరాజు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మూటపల్లి ప్రాంతంలో ఆయనను గుర్తించిన పోలీసులు, అప్పటికే పురుగుల మందు సేవించిన నాగరాజును గుర్తించి ఆలస్యం చేయకుండా వెంటనే కుటుంబ సబ్యులకు సమాచారం అందించి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్-100 కు సమాదనం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు.బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సుమన్ వేగంగా స్పందించి గాలింపు చేపట్టి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు.అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, జీవితంలో ఎలాంటి కష్టాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.

## సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి




**రాయికల్ ఆగస్టు03((జనం సాక్షి):**రాయికల్ సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ మరియు డీఏలు ఇచ్చి హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్ టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది . ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం,లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల అసోసియేట్ అధ్యక్షులు అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ ధ్వంసం కోట్లాది రూపాయల

# రోడ్లు బుగ్గిపాలు



**చిగురుమామిడి ఆగస్టు 3(జనంసాక్షి):**కేజీ వీల్స్ తో రోడెక్కితే ట్రాక్టర్ ను సీజ్ చేయడంతోపాటు 5వేల రూపాయల జరినమా విధిస్తామని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు.మండలంలోని పలు గ్రామాల్లో కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డు ఎక్కుతున్నాయని దీంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి అంటూ ఫిర్యాదులు రావడంతో ఎస్ఐ వెంటనే స్పందించారు.కేజీ వీల్స్ తో రోడ్లపై ట్రాక్టర్స్ కనబడితే ఫోటో లు తీసి తమకు పంపాలని కోరారు.రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు కేజీ వీల్స్ (ట్రాక్టర్ల ఇనుప చక్రాల) తాకిడికి గురై పూర్తిగా ధ్వంసమవుతున్నాయి.మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఈ కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపైకి తెస్తుండటంతో తారు రోడ్లు పెచ్చులూడిపోతున్నాయి. ఇందుర్తి నుండి గాగిరెడ్డిపల్లె ప్రధాన రహదారిపై కేజీ వీల్స్ తో టాక్టర్లు ఇదేచ్ఛగా వెళ్తున్నాడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా అటు అధికారులు గానీ,ఇటు ప్రజాప్రతినిధులు గానీ స్పందించడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని,ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కేజీ వీల్స్ రోడ్లపైకి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం

## కోకాకోలా కంపెనీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఆగస్టు 03, ( జనంసాక్షి) :** పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన



పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ జీపి పరిధిలోని మేడిపల్లి శివారులో గల ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీలో స్థానికేతరుడిని నియమించడంపై ధర్మవాణిలో ఫిర్యాదు

**ఎడపల్లి, ఆగస్టు 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సాయి ఆలయ కమిటీలో స్థానికేతరుడిని నియమించడంపై సోమవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ధర్మవాణిలో ఫిర్యాదు చేశారు. జానకంపేట్ శివాలయ కమిటీ వ్యవస్థాపకులు ఉప్పు సురేష్, గ్రామ ఉప సర్పంచ్ నీలం కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ కమిటీ నియామక పేరుపై ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీలో జానకంపేట, తానాకలాన్ గ్రామాలకు చెందిన వ్యక్తులను కాకుండా నిజామాబాద్ జిల్లా కేంద్రకు చెందిన వ్యక్తిని నియమించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. భోజనం ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని తప్పుదోవ పట్టించి కొంతమంది వ్యక్తులు నిజామాబాద్ కు చెందిన వ్యక్తిని నియమించడం సమంజసం కాదన్నారు. ఈసారి పాలక మండలి నియామకంలో ఒక డైరెక్టర్ పదవిని నిజామాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తికి కేటాయించడం వల్ల ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయానికి భంగం కలిగిందన్నారు. దీనివల్ల స్థానిక గ్రామాల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని అందువల్ల గతంలో అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద సంజీవ్, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

**పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) :** పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ కాంట్రాక్టర్ ఏ. కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చెప్పాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం. సుధాకర్, కోశాధికారిగా ఎన్. రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా వి. శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాధయ్య, పిల్లి రాజు, ఎస్. గురువయ్య, గుమ్మడి అంజయ్య, డి. స్రవంతి, ఎం. శంకర్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.





## వరద కాలువ కాదిది..

# మన పాత బస్టాండ్..

### తేలికపాటి వర్షానికి జలమయమైన రోడ్డు

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3 (జనం సాక్షి)** చిన్న చిన్న చిరుజల్లులకే సిరిసిల్ల పాత బస్టాండ్ జలమయ మవుతుంది. ప్రతి సంవత్సరం లక్షలు వెచ్చించి,అనేక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ నీరు ఎప్పటిలాగానే రోడ్డును సంతరించుకుంటుంది. డ్రైనేజీలు నిండి మురికి నీరు కరీంనగర్ వెళ్లే రహదారిపై నిలవడంతో చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ద్విచక్ర వాహనాలు నీట మునిగి కదలలేని స్థితికి చేరుకుంటుంది. ఈమార్గం గుండా వెళ్లే వాహన దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులు, నాయకులు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టి మురికి నీరు రోడ్డుపై రాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



## ప్రతి మండలంలో నాణ్యమైన విద్య అందేలా ఎంఈఓలు నాయకత్వం వహించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

### - విద్యాశాఖ పనితీరుపై ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) :** జిల్లాలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా మండల స్థాయిలో పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఠి ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరుపై మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించేందుకు విద్యాశాఖలో అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. మండల స్థాయిలో విద్యా నాణ్యత పెంపునకు ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన నాయకత్వం వహించాలని సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన పాఠశాలలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఎఫ్ఆర్ఎస్‌కు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులకు అందించిన శిక్షణ ఫలితాలు తరగతి గదిలో ప్రతిబింబించేలా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రతి తనిఖీ వివరాలను నిర్దేశిత ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా తప్పనిసరిగా చెక్‌లిస్ట్‌ను అనుసరించాలని, ఎంఈఓలు కనీసం 45 నిమిషాల పాటు తరగతి గదిలో ఉండి బోధన విధానాన్ని పరిశీలించాలని, తమ పరిశీలన, సూచనలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు.పాఠశాలల పరిశుభ్రత, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా, వాటి వినియోగం సక్రమంగా జరుగుతోందా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలను స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా పరీక్షించి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రాథమిక తరగతుల విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి విద్యార్థి ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పీఎం షేక్,మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం తొగ్రాయి గ్రామానికి చెందిన ఈదునేరు పద్మ తన భరత మరణించిన తర్వాత తన ఇద్దరు కుమారులు కోడలు



అన్నం పెట్టడం లేదని తన భూమిని దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం గౌ రెడ్డి పేట గ్రామానికి చెందిన పద్మ తన భూమిలో కార్పొరేషన్ బోరింగ్ మంజూరు అయిందని, తనకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి విద్యుత్తులైన మోటర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హార్టికల్చర్ అధికారికి రాస్తూ సోలార్ పంప్ సెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.మంథని కు చెందిన ఆకుల సౌమ్య పట్టణంలోని పదవ వార్డు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్ తనకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు తెలిపారు.పెద్దపల్లి మండలం రంగంపల్లికి చెందిన ఎం.జయశ్రీ తను బీఎస్సీ నర్సింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, తనకు ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టు భర్తీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గౌరవరహితంగా నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ

గోదావరిఖని, జనంసాక్షి :
2026?2027 విద్యా సంవత్సరం ఇన్వెస్టిచర్ సెరిమనీ సత్య దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (హైస్కూల్ అండ్ జూనియర్ కాలేజ్), ఎన్ టీ పీ సి జ్యోతినగర్‌లో బహుమానంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) ప్రకాశ్ కే చౌధరి ముఖ్య అతిథిగా ప్రసంగించారని, కెవిఎంకె శ్రీనివాస్ డిప్యూటీ మేనేజర్ (హెచ్ ఆర్) ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంలో 44 సభ్యుల స్కూల్ కేబినెట్ ప్రమాణం స్వీకరించి, 2026?2027 విద్యా సంవత్సరం కోసం విద్యార్థి నాయకత్వ భాధ్యతలను అప్పగించారు.ముఖ్య అతిథి తన ప్రసంగంలో విద్యార్థులకు నాయకత్వ గుణాలు, పాటింపు, మరియు బాధ్యతాబ్భావం పెంపొందించమని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ కొత్తగా ఎన్నికైన కేబినెట్ సభ్యులను అభినందించి, ఉదాహరణాత్మక నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ రోల్ మోడల్‌గా ఇవ్వమని కోరారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై, కొత్తగా ప్రోత్సహించే స్కూల్ కేబినెట్‌కి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్మూర్ లో గంజాయి స్వాధీనం
### ముగ్గురు అరెస్టు..

ఆర్మూర్,ఆగస్టు3(జనంసాక్షి):
ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో గల కూరగాయల మార్కెట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, నిజామాబాద్ వైపు నుండి పల్సర్ మోటార్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్రవర్తించారు. పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా వారు బైక్‌ను వదిలి పారిపోవడానికి యత్నించారు.పోలీసులు వెంటనే స్పందించి ముగ్గురిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా,వారి వద్ద ఉన్న మోటార్ సైకిల్‌లో 20 చిన్న గంజాయి ప్యాకెట్లు లభించాయి.ఆకుల అజయ్ (26),అభిలాష్ (18),మహమ్మద్ ముజాహిద్ అలియాస్ ముజీబ్ (20)వారిని అరెస్టు చేసి ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.గంజాయి విక్రయం,వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.





## నేత్రదాత మైలగాని కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి, ఆగస్టు 03, (జనంసాక్షి ) :
నేత్రదాతగా సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన దివంగత మైలగాని కిరణ్ కుటుంబానికి రూ.60,000/- ఆర్థిక సహాయాన్ని ఈసంపెల్లి కుమార్ వారి మిత్ర బృందం అందజేశారు. మిత్రుల సహకారంతో సేకరించిన ఈ మొత్తాన్ని బాధిత కుటుంబం పేరుపై పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి, పాస్‌బుక్‌ను కిరణ్ భార్య అనూష, అన్న కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. మైలగాని కిరణ్ చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. వారి కుటుంబానికి అండగా నిలిచిన ఈసంపెల్లి కుమార్ వారి బృందం చేసిన ఈ సహాయం మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, జిల్లా చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, కొట్టే స్వామి, కనిగంటి నాగరాజు, కొప్పుల రాము, మెట్టు అనిల్, మైలగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితుల అభివృద్ధికే ఖర్చు చేయాలి..

- దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ నిరంతర పోరాటాలు..
- డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కందుకూరి రాజరత్నయ్య, పెరుక లక్ష్మణ డిమాండ్..

గోదావరిఖని, జనంసాక్షి :
దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దళిత సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కందుకూరి రాజరత్నయ్య, పెరుక లక్ష్మణ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండాలని, దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దళితుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని వారు కోరారు. దళితులకు 3 ఎకరాల భూమి పంచాలని ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా దళితులకు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేస్తూ దళితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మతం పేరుతో ఎస్సీ లను ఇబ్బందులకు గురిచేయడం, వివక్షకు పాల్పడడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని, కులానికి మతానికి అసలు సంబంధం లేదని మత విశ్వాసం వ్యక్తిగత హక్కు అని, దానిని ఆధారంగా చేసుకుని ఎస్సీ హోదా రద్దవుతుందని బెదిరింపులకు పాల్పడటం సరైనది విధానం కాదని వారు హెచ్చరించారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించినవని, వాటిని ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల దళితుల పురోగతికి తీవ్ర నష్టం కలుగుతోందని, ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు దళితుల సమగ్రాభివృద్ధి కోసం వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్థిక స్వావలంబన ద్వారానే దళిత సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని,దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ నిరంతరం ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో శనిగరపు తిరుమల, శనిగరపు చంద్ర శేఖర్, ముత్యాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న 4వ వార్డు కౌన్సిలర్ సమీనా మన్నాన్

బోధన్, ఆగస్టు 3 ( జనంసాక్షి ) :
ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బోధన్ పట్టణంలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ సమీనా మన్నాన్ మాట నిలబెట్టుకున్నారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పీ. సుదర్శన్ రెడ్డి సార్ ఆదేశాల మేరకు, కౌన్సిలర్ అబ్దుల్ సమీనా మన్నన్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించడం జరిగింది. ఎలక్షన్లో హామీ ఇచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, ట్రాన్స్ కో డీఈ ముక్తార్ కు ఆదేశాలు ఇవ్వడంతో నర్సాపూర్‌లో పోల్స్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. ప్రజల సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి ప్రత్యేక కౌన్సిలర్ తోపాటు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ప్రధాన కార్యదర్శిగా, డివిజన్ కన్వీనర్ లకు ఘన సన్మానం

బోధన్, ఆగస్టు 3 ( జనంసాక్షి ) :
పీహెచ్ఎం జిల్లా శాఖ ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెంటాకలాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, బోధన్ డివిజన్ కన్వీనర్ గా సందీప్ లను సోమవారం ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి బోధన్ మండల విద్యాధికారి నాగయ్య అధ్యక్షత వహించగా బోధన్ పి.ఎస్. హెచ్ఎం అధ్యక్షులు గంట గంగాధర్, జిల్లా కన్వీనర్ సందీప్, పి.ఎస్. హెచ్ఎం బృందం కలిసి పి. నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పి. నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతు, సాయిలు, విజయలక్ష్మి, ఇందిరా దేవి, సత్తుబాయితో పాటు బోధన్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాలూర మండలంలో తల్లిపాల వారోత్సవాలు

బోధన్, ఆగస్టు 3 ( జనంసాక్షి ) :
సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నందిని మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు పట్టించాలని ముర్రుపాల యొక్క ప్రాముఖ్యత తల్లిపాలు ఔషధం లాగా ఉపయోగపడుతుందన్నారు. పిల్లలకు ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు పట్టడం వలన తల్లికి కలిగే లాభాలు పిల్లలకు కలిగే లాభాలు గురించి వివరించడం జరిగింది. తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి సంపూర్ణంగా వివరించారు. అనంతరం సామూహిక సీమంతాలు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సీడీపీఓ నందిని, సాలూర ఎంపీడీవో బి. నర్సయ్య, మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగవేణి, శృతి, హెల్త్ సూపర్వైజర్ సాయికుమార్, అంగన్వాడి టీచర్లు, తల్లులు, ఆశాలు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**◆సత్వర పరిష్కారమే అధికారుల లక్ష్యం కావాలి**

**◆ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 3 ( జనంసాక్షి) :**

ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**కళాభారతి లో 'ప్రజావాణి' కార్యక్రమం**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. నగరపాలక సంస్థలో గల టౌన్ ప్లానింగ్ 13, రెవెన్యూ 3, మెప్మా 1 చొప్పున మొత్తం 17 ధరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్,
సమస్యలు, రెవెన్యూ విభాగం నుండి టాక్స్ రివిజన్ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు రావడం జరిగింది. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని సెక్షన్ల వారిగా అధికారులకు ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఈఈ లచ్చిరెడ్డి, డిసిపి బషీరొద్దిన్, ఏసీపి శ్రీధర్, సూపరింటెండెంట్ షాహిదా పలువురు అధికారులు పాల్గొన్నారు.



# నేత్రదాత మైలగాని కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి, ఆగస్టు 03, (జనంసాక్షి ) :

నేత్రదాతగా సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన దివంగత మైలగాని కిరణ్ కుటుంబానికి రూ.60,000/- ఆర్థిక సహాయాన్ని ఈసంపెల్లి కుమార్ వారి మిత్ర బృందం అందజేశారు. మిత్రుల సహకారంతో సేకరించిన ఈ మొత్తాన్ని బాధిత కుటుంబం పేరుపై పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి, పాస్‌బుక్‌ను కిరణ్ భార్య అనూష, అన్న కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. మైలగాని కిరణ్ చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. వారి కుటుంబానికి అండగా నిలిచిన ఈసంపెల్లి కుమార్ వారి బృందం చేసిన ఈ సహాయం మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, జిల్లా చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, కొట్టే స్వామి, కనిగంటి నాగరాజు, కొప్పుల రాము, మెట్టు అనిల్, మైలగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# "ప్రమాదపుటంచున ప్రయాణం ఎలా...?"... అవగాహన కల్పిస్తున్న మారని ప్రయాణికులు..

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 03 (జనంసాక్షి):**

ప్రతి రోజు ప్రధాన రహదారులపై అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పోలీసులు నిత్యం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న వాహనదారులలో, ప్రయాణికుల్లో మార్పు రావటం లేదు. ప్రమాదకర స్థితిలో వాహనాలలో ప్రయాణిస్తూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఆటో వెనుకాల ప్రయాణికులు ప్రమాదకర స్థితిలో కూర్చుని ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న దృశ్యం సోమవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో దర్శనమిచ్చింది.

## ఇందల్వాయి గ్రామంలో విద్యార్థుల కోసం యంగ్ స్టార్ యూత్ వారి ఆధ్వర్యంలో లీల ట్యాంక్ నిర్మాణం



**ఇందల్వాయి ఆగస్టు 03 (జనంసాక్షి):**

ఇందల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సరఫరా కోసం గ్రామ యంగ్ స్టార్ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు. సుమారు 65 వేల రూపాయలతో మినీ ట్యాంకు నిర్మాణంకు ఈరోజు యూత్ సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం గారిచే భూమి పూజ చేయడం జరిగింది కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రామిరెడ్డి యంగ్ స్టార్ యూత్ వ్యవస్థాపకులు ఇట్టెడి ప్రశాంత్ రెడ్డి , అధ్యక్షులు ఉప్పల్వాయ్ తరుణ్, ఉపాధ్యక్షులు బైరి మదన్ మోహన్ మరియు యంగ్ స్టార్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలపై ప్రస్తావన

**- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి అధ్యక్షతన సమావేశం**

**- రెండు హెల్త్ సెంటర్లను మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**ఆర్మూర్,ఆగస్టు 3 (జనంసాక్షి):**

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జిల్లా వైద్యరంగంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రస్తావించారు.సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణ ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత,వైద్య మిషన్లు,వైద్య పరికరాలు,బయో మెడికల్ వ్యర్థాల గది, మెకనైజ్డ్ ల్యాండ్రీ,కిచెన్ షెడ్ టాయిలెట్స్ మౌలిక సదుపాయాల మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలోని అంకాపూర్, పిప్రి,మచ్చర్ల గ్రామానికి ప్రైమరీ హెల్త్ సెంటర్లు, నందిపేట్,మాక్లూర్ మండలాలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరు చేయాలని మంత్రిని కోరగా అంకాపూర్ గ్రామానికి ప్రైమరీ హెల్త్ సెంటర్,నందిపేట్ మండలానికి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరు చేశారు.ఈ సందర్భంగా అడిగిన వెంటనే మంజూరు చేసిన మంత్రికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఆర్మూర్ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.





# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు.. లబ్ధిదారుల్లో ఆనందం

**సిరికొండ, ఆగస్టు 03 (జనం సాక్షి):**

సిరికొండ మండలం వర్జన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ భూపతిరెడ్డి ఎమ్మెల్యే సహకారంతో, కాంగ్రెస్ నాయకుడు వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలాల్లో ముగ్గులు వేసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మలావత్ గమ్లి, శిలా, కవిత, పద్మ, శోభల ఇళ్ల స్థలాల్లో ముగ్గులు వేసి నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా సొంతింటి కల నెరవేరబోతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్జన్ తండా సర్పంచ్ బాణావత్ బుజ్జిమోజీరాం, ఉపసర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. దేవి, పెంటయ్య, గోవింద్, చందర్, వాలియా, శంకర్‌తో పాటు తండా పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాల పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారు.

# కాశ్మీర్ గడ్డ కమ్యూనిటీ హాల్ స్లాబ్

**నిర్మాణ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్ అర్బన్ ఆగస్టు 3 (జనంసాక్షి)**

కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ స్లాబ్ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు వివిధ శుభకార్యాలు, కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా స్థానికుల ఇబ్బందులు దూరమవుతాయని, భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు తమ కార్యక్రమాలను ఎంతో సౌకర్యవంతంగా నిర్వహించుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఓంప్రకాష్, గట్టుస్వామి, ఖాలీద్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ కేరళ స్కూల్ లో కలర్స్ డే వేడుకలు

**సైదాపూర్: ఆగస్టు 3 ( జనం సాక్షి)**

మండలకేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగు రంగుల దుస్తులతో హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనగోని తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



## AICC అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనంసాక్షి):** జుక్కల్ శాసనసభ్యులు శ్రీ తోట లక్ష్మీకాంతరావు తన కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ, మల్లికార్జున్ ఖరిగే ను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను ఖర్గేకు అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ఖర్గే, నూతన వధూవరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరియు జుక్కల్ ఎమ్మెల్యే తోట



లక్ష్మీకాంతరావు మధ్య ఉన్న సత్సంబంధాలను ప్రతిబింబించింది.

## అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు సభ్యుడు బాబును పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి)**

నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీ పరిధికి చెందిన 10వ వార్డు సభ్యుడు బాబు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు, వారి తల్లి మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి ఏలే సుగుణమ్మ గారితో కలిసి సోమవారం బాబు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే, అవసరమైతే జుక్కల్ శాసనసభ్యులు శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, మెరుగైన వైద్య చికిత్స కోసం అవసరమైన ఎల్ఓసీ మంజూరుకు



కృషి చేస్తామని ఏలే మల్లికార్జున్ తెలిపారు. డీసీసీ అధ్యక్షుడి పరామర్శకు బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆరోగ్యంపై చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి)**

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 80 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన పలు వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి,



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణి కైవసం

❍ మణుగూరు సింగరేణి చరిత్రలో ఆగస్టు 3 సువర్ణాక్షరాలతో నిలిచే రోజు

❍ టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య

**రామగిరి, ఆగస్టు 03 (జనం సాక్షి) :**

మణుగూరు సింగరేణి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్?2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థ ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా దక్కించుకోవడం చారిత్రాత్మక విజయమని ఆర్జీ-3 ఏపీఏ ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య పేర్కొన్నారు. మణుగూరు సింగరేణి చరిత్రలో ఆగస్టు 3వ తేదీ సువర్ణాక్షరాలతో నిలిచిపోయే రోజు గా నిలుస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్?2 డిప్‌సైడ్ బ్లాక్ కోసం సింగరేణి సంస్థ మరియు జెన్‌కో సంస్థల మధ్య సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించగా, సింగరేణి తన అనుభవం, సామర్థ్యంతో విజయాన్ని సాధించి బ్లాక్‌ను కైవసం చేసుకుందని తెలిపారు. ఈ విజయం మణుగూరు ప్రాంత అభివృద్ధికి, సింగరేణి సంస్థ భవిష్యత్తుకు మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. ప్రకాశం ఖని డిప్‌సైడ్ బ్లాక్ అంశాన్ని కొన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునేందుకు ప్రయత్నించాయని, అయితే చివరకు సింగరేణి సంస్థ ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా పోటీలో గెలిచి తన సత్తా



చాటిందని సాంబయ్య పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, మిత్రపక్షాలు, గుర్తింపు కార్మిక సంఘాలు నేరుగా బ్లాక్‌ను సింగరేణికి కేటాయింపు చేయించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. అలాగే కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి పట్ల ఆశించిన స్థాయిలో సహకారం అందించలేదని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థ ఈ విజయంతో తన చరిత్రను తానే తిరగరాసుకుందని, మణుగూరు ప్రాంత కార్మికుల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని సాంబయ్య పేర్కొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**అన్ని శాఖల సమన్వయంతో జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహిద్దాం**

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిఆగస్టు 3 (జనంసాక్షి)**





జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారిని ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతి నిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని తెలిపారు.

విద్యా ర్థు ల్లో దేశభక్తిని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ప్రశంసా పత్రాల ప్రదానానికి శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డీఆర్వో పాండు, జెడ్పీ సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిష నర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 : జనం సాక్షి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ విద్యా సంస్థల అధికారులు, నిర్వాహకులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష జరిపారు. ఇటీవల పలు హాస్టళ్ళు, గురుకులాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సమయంలో నిర్వహణపరమైన లోపాలు తన దృష్టికి వచ్చాయని, తక్షణమే వాటిని సరిదిద్దుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు డైట్ సమకూర్చాలని సూచించారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు నాణ్యమైన, తాజా కూరగాయలు, పండ్లు, మాంసాహారం సరఫరా చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా నాసిరకం వస్తువులు, చికెన్, మటన్ వంటివి సరఫరా చేస్తే వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో అలసత్వం వహిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిబంధనలు పాటించని కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేసి, కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని హాస్టళ్ళు, గురుకులాల నిర్వాహకులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులు, ఆర్.సీ.ఓ లు క్రమం తప్పకుండా విద్యా సంస్థలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఈ.ఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## పెద్దలింగాపూర్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ఇల్లంతకుంట జులై 03(జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాత్యాయని కంటి హాస్పిటల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చూపు,దూరపు చూపు, తలనొప్పి,మెడల నొప్పులు, మోతి బిందువు, మొదలగు అన్ని రకాల కంటి పరీక్షలు చేయించుకోగలరని ఇట్టి వైద్య శిబిరన్నీ సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, డాక్టర్ కోటేష్ ధార వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

సిరికొండ, ఆగస్టు 3 (జనం సాక్షి):



సిరికొండ మండల కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా గ్రామంలో ప్రజలు, పశువులు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 6 గంటల నుంచే డప్పు వాయిద్యాల నడుమ గ్రామ దేవతల ఆలయాల వద్దకు చేరుకున్న కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా కల్లు నైవేద్యంగా సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని, రైతులకు మంచి పంటలు పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాయన్న, వైస్ చైర్మన్ శివ, క్యాషియర్ గణేష్ గౌడ్, కార్యదర్శి రాజన్న, సలహాదారులు శ్రీనివాస్, దాసు, రైటర్ నర్సింగరావు, సభ్యులు నవీన్, ప్రవీణ్, రవి, రాజన్న, సతీష్, గంగారం, రాజుతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ ఆర్ జి 2 జిఎం లక్ష్మీపతి గౌడ్‌కు ఘన సన్మానం

**యైటింక్లైన్ కాలని, ఆగస్టు-3, ( జనంసాక్షి) :**

ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఆర్‌జీ-2 జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎనిమిదవ కాలనీలోని ఆర్‌జీ-2 కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీపతి గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్ష్మీపతి గౌడ్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి సంస్థకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం నరహరి, ఐఏఎస్ రచించిన "ఓబీసీ బాట" పుస్తకాన్ని లక్ష్మీపతి గౌడ్‌కు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాలం కుష్, సభ్యులు మూగల మహేష్, పానుగంటి రాజలింగు, గడమన్న రాకేష్, బొచ్చు శంకర్, అరకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభ



ముస్తాబాద్ ఆగస్టు 03( జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామం లో మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుచిగురు నరేష్ గారు కార్యదర్శి నవ్య మేడంగారు వార్డు మెంబర్లు వెంకట్ రెడ్డి యాదగిరి గౌడ్ నాయకులు సీఏ లు ఏఎన్ఎం ప్రమీల గారు ఆశా వర్కర్లు మహిళా సంఘం నాయకులు మహిళలు పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలను గురించి వివరించడం జరిగింది మహిళలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాల గురించి మహిళా అభ్యున్నతికి ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీల గురించి వివరంగా చెప్పి వారికి అవగాహన కల్పించడం జరిగింది ప్రతి మహిళ సంఘాల నుండి వచ్చే జీరో శాతం వడ్డీ రుణాలు తీసుకోవాలని మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి అభివృద్ధి పథంలో నడవాలని కోరడమైనది



## నూతన ఆర్జీ-2 జీఎం లక్ష్మిపతి గౌడ్‌కు ఐఎన్టీయూసీ నాయకుల అభినందనలు

**యైటింక్లైన్ కాలనీ,( జనంసాక్షి) :**

ఆర్జీ?2 జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీపతి గౌడ్‌ను ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎన్టీయూసీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఆర్జీ?2 ఏరియా పురోగతికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు జనరల్ మేనేజర్‌తో చర్చించారు. నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి ధర్మపురి, ఆర్జీ?2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, నాయకులు అక్రమ్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## తెగిన బంధం.. ఎంత దైన్యం.. కూతురే కొడుకై చితికి నిప్పు..

### సిరిసిల్లలో కంటతడి పెట్టిస్తున్న విషాదం

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3 (జనం సాక్షి)



ఆర్థిక సంబంధాలే ముఖ్యమై, మానవ సంబంధాలను శిథిలం చేస్తున్న చోట మానవీయత కరువైంది. మనసు కదిలించి కంటతడి పెట్టించే విషాద ఘటన సిరిసిల్లలో చోటు చేసుకుంది. మనసున్న ప్రతి వారిని కలచివేస్తుంది. చివరి చూపుక్కూడా రాని కొడుకు, చివరికి కొడుకైన కూతురు తల్లికి చితికి నిప్పు పెట్టి అంత్యక్రియలు జరిపిన ఘటన పలువురిని కలచివేసింది. వివరాల్లోకి వెళితే..

సిరిసిల్ల పట్టణం గోపాల్ నగర్ కు చెందిన దాసరి కాశవ్వ అనే 73 ఏళ్ల వృద్ధురాలు. గత మూడు నెలలుగా ఆకలితో అలమటించి దయనీయ స్థితిలో కన్ను మూసింది. అందరూ ఉన్నా అనాథ శవంగా మారింది. పేగు తెంచుకు పుట్టిన కొడుకు పట్టించుకోని పరిస్థితి లో చివరకు కాశవ్వ చిన్న కూతురు తానే కొడుకై తల్లి అంత్యక్రియలు నిర్వహించింది. కొన్ని రోజులుగా వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందిన కాశవ్వ. గత కొంతకాలంగా అనారోగ్యం పాలు కాగా నెహ్రూనగర్ అంబ భవాని ధర్మశాలల్లో ఆశ్రయం పొందింది. కాశవ్వకు ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నాడు. కొడుకు దాసరి నారాయణ ఉపాధి కోసం మహారాష్ట్రలోని భీవండికి గత కొన్ని సంవత్సరాల క్రితం వలస వెళ్లాడు. సిరిసిల్లలోని అంబాభవాని దేవాలయం వద్ద ఆలయ ట్రస్ట్ చిలుక నారాయణ కట్టించిన రూములలోనే ఉంటూ అత్యంత దయనీయ పరిస్థితుల్లో అనారోగ్యంతో మూడు నెలల కాలం గడిపింది. కాశవ్వ చిన్న కూతురు తాటిపాముల మాలతి తల్లికి సపర్యలు చేస్తూ వచ్చింది. కొడుకు నారాయణ కనీసం పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి పట్ల మమకారం లేకుండా పోయిన కొడుకు "నా తల్లి ఎప్పుడో చనిపోయిందని అంత్యక్రియలకు రాలేనని," సమాచారం ఇవ్వడం అందరిని కలచి వేసింది. సమాచారం అందించినా ఆ తల్లిని చివరి చూపు చూడడానికి కూడా రాలేకపోయాడని ఆలయ ట్రస్ట్ చైర్మన్ చిలుక నారాయణ తెలిపారు. చివరికి కూతురే కొడుకుకై కాశవ్వ అంత్యక్రియలకు చిన్న కూతురైన మాలతి తల్లి అంత్యక్రియలు నిర్వహించారు. పడిపోతున్న మానవీయ విలువలకు కాశవ్వ జీవితం స్థానికులను కంటతడి పెట్టిస్తుంది.

## అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ పనులు ప్రారంభించనున్న మంత్రి వివేక్

- రుద్రంగి లో నేడు రూ.46 కోట్ల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ పనులు ప్రారంభం
- ముఖ్య అతిథులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగర్వాల్

**రుద్రంగి, ఆగస్టు 3 (జనంసాక్షి)**

రుద్రంగిలో రూ.46 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి నేడు పనులు ప్రారంభం చేయనున్నట్లు ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం జరిగే ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ లు హాజరుకానున్నారని వెల్లడించారు. యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించేందుకు ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కాలేజీలో 260 సీట్లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,



నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య,బైరి గంగ మల్లయ్య, తర్రె మనోహర్, కోమిరె శంకర్, తర్రె లింగం, కె.సి.రెడ్డి నర్సారెడ్డి, కట్కూరి దాసు, దేశవేని శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, అల్లూరి సంతోష్ రెడ్డి, మాడిశెట్టి ప్రభాకర్, రోమాల అశోక్, సిరిపురం రవి, ద్వావాల వినోద్, పల్లికొండ వినయ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పీకే ఓసీ డీప్ సైడ్ బొగ్గు బ్లాకు..

- సింగరేణికి దక్కడం కార్మికుల చారిత్రాత్మక విజయం..
- పోరాటాలు ఎప్పటికీ వృథా కావు:ఏఐటీయూసీ నాయకులు..

గోదావరిఖని, జనంసాక్షి : మణుగూరు పీకే ఓసీ-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాకు వేలం పాటలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు(ఎస్‌సీసీఎల్)కు 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో దక్కించుకోవడం కార్మికుల ఐక్య ఉద్యమాలకు లభించిన ఘన విజయమని గుర్తింపు సంఘం (ఏఐటీయుసి) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు.'పోరాటాలు ఎప్పటికీ వృథా కావు' అనే నినాదాన్ని ఈ విజయం మరోసారి సార్థకం చేసిందని వారు పేర్కొన్నారు. మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాకు విషయంలో జెన్కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించి,సింగరేణి మాత్రమే వేలంపాటలో పాల్గొనేలా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల నిరాహార దీక్షలు, నిరంతర ఆందోళనలు, భారీ ధర్నాలు, రాస్తారోకోలు, గేట్ మీటింగ్‌లు, కార్మికులను చైతన్య పరిచిన ఉద్యమాలు ఈ విజయానికి బలమైన పునాది వేశాయని తెలిపారు. అలాగే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్న దీక్షలు, ఉద్యమాలు ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశాల ద్వారా కూడా ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన ఫలితంగా ఈ నిర్ణయం వెలువడిందని తెలిపారు. జెన్‌కో వేలంపాటలో కొనసాగితే మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాకు సింగరేణికి దక్కే అవకాశాలు దెబ్బతింటాయని ఏఐటీయుసి ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ఈ అంశంపై కార్మికులను చైతన్యపరిచి,ప్రజాభిప్రాయాన్ని కూడగట్టి నిరంతర పోరాటాలు నిర్వహించిన ఫలితంగా నేడు ఈ బొగ్గు బ్లాకు సింగరేణికి దక్కిందని పేర్కొన్నారు. అదేవిధంగా 6.5శాతం రెవెన్యూ షేర్‌తో మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాకు సింగరేణికి దక్కడం వల్ల వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రత,సంస్థ భవిష్యత్తు, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించ బడ్డాయని తెలిపారు. ఇది కేవలం ఒక బొగ్గు బ్లాకు మాత్రమే కాదని, కార్మికుల ఐక్యత, ఉద్యమ శక్తి, ప్రజల మద్దతుతో సాధించిన చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కోసం ఏఐటీయుసి ఆధ్వర్యంలో గతంలో ఎలా పోరాటాలు కొనసాగాయో,భవిష్యత్తులో కూడా అదే పోరాట స్ఫూర్తితో మరింత ఉధృతంగా ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మణుగూరు పీ కే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాకు సింగరేణికి దక్కడం కార్మిక ఉద్యమ శక్తికి, ప్రజాస్వామ్య పోరాటాలకు నిలువెత్తు నిదర్శనమని వారు పేర్కొన్నారు.





బోర్వెల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : పట్టణంలో 8వ వార్డులో ని ప్రజలకు త్రాగునీటి కొరత ఉండొద్దని దృష్టిలో పెట్టుకొని 2 హ్యాండ్ బోర్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత పాలకవర్గంతో ఘనంగా హ్యాండ్ బోర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి,రమేష్ స్థానిక కౌన్సిలర్ చింతల రాజు,గాజుల రాజమల్లు, ఊట్ల వర ప్రదీప్,ఈర్ల శేఖర్, కూమర్,తొగ్రికొండ ప్రభాకర్,కల్వల శంకరయ్య,అమెరిశెట్టి రాకేష్,సిద్ద తిరుపతి,గాదాసు రవీందర్,చిలుక రాజేశం,వార్డు నాయకులు,మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా గౌరవ అధ్యక్షునిగా మోహన్. అధ్యక్షునిగా కృష్ణారెడ్డి



సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మోహన్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షునిగా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్,కోశాధికారి రాజిరెడ్డి,జాయింట్ సెక్రటరీగా ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా,రాజు అంజయ్య,స్రవంతి, శంకర్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించి ఘనంగా పలువురు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన మోహన్,జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు.

# గంజాయి 'బెల్ట్'..!

- మత్తులో యువత భవిత చిత్తు..
- విచ్చల విడిగా గాంజా అమ్మకాలు..
- ఎంత కట్టడి చేసిన వదలని మత్తు..
- విక్రయదారులకు యువతే టార్గెట్..
- ఇతర రాష్ట్రాల నుంచి కోల్‌బెల్ట్‌కు సరఫరా..
- నిత్యం ఎక్కడో ఓకాడ పట్టుబడుతున్న వైనం..
- నిఘా నీడను చీల్చుకొని విక్రయాలు..



(జనంసాక్షి-గోదావరిఖని) గంజాయి మత్తు కోల్‌బెల్ట్ ప్రాంత యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది. ఒకప్పుడు బొగ్గు గనులకు ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం ఇప్పుడు 'గంజాయి బెల్టు'గా అపఖ్యాతి పాలవుతోంది. పోలీసుల కట్టడి ఎంత తీవ్రంగా ఉన్నా గంజాయి విక్రయం ఆగడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో, కళాశాలల చుట్టుపక్కల,బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్ వద్ద విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో సులభంగా అందుబాటులోకి వస్తుండడంతో యువత సులువుగా బానిసలుగా మారుతున్నారు. ఇంకొంత మంది విక్రయదారులు ఎవరికీ అనుమానం రాకుండా సిగరేట్‌లలో గంజాయును నింపి సొమ్ము చేసుకుంటున్నారు. విక్రయదారుల ప్రధాన టార్గెట్ యువతే. స్కూల్, కాలేజీ విద్యార్థులను మత్తుకు బానిసలుగా చేసి దీర్ఘకాలిక కస్టమర్లుగా మారుస్తున్నారు. ఉద్యోగం,చదువు వదిలేసి మత్తులో జీవితాలు నాశనం చేసుకుంటున్న యువత సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి కోల్‌బెల్ట్‌కు గంజాయి సరఫరా అవుతోంది. రైలు ,,బస్సులు,ప్రైవేట్ వాహనాల ద్వారా పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతోంది. పోలీసుల నిఘా నీడను చీల్చుకొని గంజాయు విక్రయాలు చేస్తున్నారు. ఇదిలావుండగా కోల్‌బెల్ట్ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట పోలీసులు గంజాయి పట్టుకుంటున్నారు. కిలోల కొద్దీ గంజాయి, విక్రయదారుల అరెస్టులు సాధారణమైపోయాయి. అయినా డిమాండ్ తగ్గకపోవడంతో ఈ అక్రమ వ్యాపారం కొనసాగుతూనే ఉంది. పోలీసులు ఎన్డీపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. మత్తుకు బానిసైన యువత పునరావాసం కోసం ప్రభుత్వం, ఎన్జిఓలు కృషి చేస్తున్నా యువతలో సరైన అవగాహన లేకపోవడంతో సమస్య మరింత జటిలమవుతోంది. ఈ బెడదను అరికట్టడానికి సరిహద్దుల్లో తనిఖీలు పెంచామని, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని పోలీసు అధికారులు చెబుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా యువతపై నిఘా ఉంచాలని సూచిస్తున్నారు. మత్తు వదిలితేనే కోల్‌బెల్ట్ భవిష్యత్తుకు వెలుగులు వస్తాయి. లేకుంటే యువతరం దాదాపు చీకట్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా పోలీసులు గంజాయి విక్రయాల మూలాలపై చర్యలు తీసుకుంటే ఫలితం ఉంటుందని పలువురు కోరుతున్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై నిత్యం నిఘా పెడితే ఈ జటిల సమస్యను కొంత మేరకు నివారించవచ్చు. గంజాయిను రూపుమాపడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు నడుంబిగించాల్సిన అవసరం ఎంతైనావుంది.

మళ్లీ తెరుచుకుంటున్న స్మోక్ జోన్లు: స్మోక్ జోన్లు మళ్లీ తెరుచుకుంటున్నాయి. గతంలో పోలీసులు స్మోక్ జోన్లను మూసివేశారు. స్మోక్ జోన్లలో యువత గంజాయి సేవిస్తున్నట్టు పోలీసుల దృష్టిలో రావడంతో పోలీసులు స్మోక్ జోన్లపై దాడులు చేశారు. యజమానులకు కూడా హెచ్చరికలు చేశారు. అప్పటి నుంచి కొన్ని రోజులు మూసివేశారు. మళ్లీ తిరిగి స్మోక్ జోన్లు తెరుచుకుంటున్నాయి. స్మోక్ జోన్లపై పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.



## వీర్లపల్లిలో సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధి ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా సామాజిక బాధ్యత కింద ఆర్‌జీ-1జీఎం డి.లలిత్‌కుమార్ సూచనతో సోమవారం వీర్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ ఈ శిబిరంలో మాట్లాడారు. సింగరేణి ప్రభావిత గ్రామం వీర్లపల్లి గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులు,ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని తెలిపారు. వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి బిపి, షుగర్, తదితర 103 మందికి పరీక్షలు నిర్వహించి జ్వరం, జలుబు, పరీక్షలు చేసి తగిన మందులను ఇచ్చారు. వర్షకాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గం రవి,వీర్లపల్లి గ్రామ 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప, సింగరేణి ఆర్‌జీ-1 పర్యావరణ పరిరక్షణ అధికారి వేణు,ఏరియా హాస్పిటల్ సిబ్బంది,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

- డిజిటలైజేషన్‌ను పారదర్శకంగా, తప్పుల్లేకుండా నిర్వహించాలి
- డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్, మ్యాపింగ్ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- 18 ఏళ్లు పూర్తి చేసిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రత్యేక సవరణ కార్యక్రమం సవరించిన షెడ్యూల్‌ను కచ్చితంగా అమలు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) :**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను తక్షణమే పూర్తి చేయడంతో పాటు అన్ని ప్రక్రియలను పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్), ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిఅదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే ప్రతి నమోదును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నమోదైన సమాచారాన్ని పూర్తి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఓటరు జాబితాలో ఉన్న లిలిడూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ నోములేస్), మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్డీ సంబంధిత అంశాలనులిలి క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల నిబంధనల ప్రకారం నిష్పాక్షికంగా పరిశీలించాలని సూచించారు.అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై



పూర్తి వివరాలు తెలియజేయాలని అన్నారు. నిర్వహించిన సమావేశాలకు సంబంధించిన ఫోటోగ్రాఫ్‌లు, హాజరు సంతకాలు, సమావేశ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసి భద్రపరచాలని అధికారులకు సూచించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమం సవరించిన షెడ్యూల్‌ను అధికారులు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. లిలిఆగస్టు 10 నాటికిలిలి ఇంటింటి ఎన్యూమరేషన్, ధృవీకరణ, ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణతో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. లిలిఆగస్టు 17నలిలి ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. లిలిఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకులిలి క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని, లిలిఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకులిలి వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. అనంతరం లిలిఅక్టోబర్ 19నలిలి తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొంటూ, అన్ని ప్రక్రియలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హిమ్మత్ నగర్ పాఠశాలలో బాలసభ ఎంపీ యుపిఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినసర్పంచ్ జడల శ్రీకాంత్

**వీణవంక ఆగస్టు 3 (జనం సాక్షి)**
వీణవంక ఎంపీ యుపిఎస్ హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలసభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సర్పంచ్ జడల శ్రీకాంత్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తూ చక్కగా చదువుకోవాలని డ్రగ్స్ లాంటివి అలవాటు కాకుండా ఉండాలని తెలిపారు. హిమ్మత్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ పాఠశాలలో బాల బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మీ ఇంటి పరిసరాలలో ఇతరులు ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఒక కంప్లైంట్ రూపంలో వైట్ పేపర్ మీద రాసి స్నేహిత బాక్స్ లో వేయాలని పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు వేణు,రజిత,మహిళా గ్రూప్ సిపి మౌనిక,ఆయ రాధమ్మ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాసులపల్లి లో గ్రామ పంచాయతీ సిబ్బందికి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం

**- యువ సర్పంచి రాజశేఖర్ ను అభినందించిన గ్రామస్తులు**

**పెద్దపల్లి,ఆగస్టు 03 (జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం కాసుల పల్లి గ్రామంలో సర్పంచ్ గద్దల రాజశేఖర్ ఆధ్వర్యంలో చెత్త నిర్వహణ పై వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెత్త సేకరణ వాహనానికి ప్రత్యేకంగా పెయింటింగ్ వేసి తడి ,పొడి, ప్లాస్టిక్ గాజు లోహ వంటి వాటికి విడిగా పేర్లు వ్రాయించి పొడి, తడి చెత్త సేకరణ కొరకు ఇంటి ఇంటికి తిరిగి సేకరణ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు..

## అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థుల సత్తా

### రాష్ట్ర స్థాయికి ఏడుగురు ఎంపిక

సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) :



జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అండర్-6 బాలబాలికల విభాగంలో రేష్మిక, ఆరుహీ,మోహన్ రావు,అండర్-8 బాలుర విభాగంలో శివాన్ష్, అండర్-10 బాలుర విభాగంలో శ్రేయన్ గౌడ్, సూర్య నంద, దేవాన్ష్ తమ తమ ఈవెంట్లలో మెడల్స్ సాధించి ఈనెల 7న హనుమకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీలు సత్యం,సతీష్,జ్యోతిలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,తదితరులు పాల్గొన్నారు.



## గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) :**
స్వర్గీయ,గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని 9వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు.అలాగే దర్గా వీధిలోని ఉర్దూ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్లను అందజేశారు.అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి, అక్కడి దివ్యాంగులకు ప్రేమతో భోజనం వడ్డించారు.గొట్టం మల్లయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి కుటుంబ సభ్యులు సమాజ సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ సేవా కార్యక్రమాల్లో, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,కుటుంబ సభ్యులు గొట్టం లక్ష్మి,గొట్టం మహేష్, గొట్టం రాజు,స్థానిక ప్రముఖులు,శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత మానవ హక్కుల పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ గా తక్దీర్ అలీ

**పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) :**
దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,రాజ్యాంగ విలువల పరిరక్షణే ధ్యేయంగా సేవనందిస్తున్న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అఫ్ ఇండియా ట్రస్ట్ (ఎన్జీవో) తన నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించగా,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు చైర్మన్ మొహ్మద్ తక్దీర్ అలీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో నేషనల్ చైర్మన్, వ్యవస్థాపకులుగా మొహ్మద్ తక్దీర్ అలీ,నేషనల్ వర్కింగ్ చైర్మన్ గా మ్యాకల పర్శరాములు నేషనల్ జనరల్ సెక్రటరీగా సనా,నేషనల్ జాయింట్ సెక్రెటరీగా అశ్రఫ్ సుల్తానా,నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మేడిపల్లి సాయి రమ్య శ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జస్టిస్-ఈక్వలిటీ-హ్యూమానిటీ అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థ,రాబోయే రోజుల్లో ప్రతి రాష్ట్రం, జిల్లా,మండలం,గ్రామ స్థాయిలోనూ కమిటీలను విస్తరిస్తూ,ప్రజాక్షేత్రంలో మానవ హక్కులపై అవగాహన కల్పించడం,ఉచిత న్యాయ సహాయం అందించడం, మహిళలు-చిన్నారులు-అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటుపడటం మరియు విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టడం వంటి సేవలను మరింత ఉత్సాహంగా కొనసాగించనున్నట్లు నూతన జాతీయ కమిటీ స్పష్టం చేసింది.

## గొట్టం మల్లయ్య నిస్వార్థ ప్రజా నాయకుడు

**సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ శ్రీరామ్ నగర్ కు చెందిన స్వర్గీయ గొట్టం మల్లయ్య నిస్వార్థ ప్రజా నాయకునిగా చెరగని ముద్ర వేసుకున్నారు.వార్డు మెంబర్ గా ఉప సర్పంచ్ గా ఎంపిటిసిగా కో ఆప్షన్ సభ్యునిగా పనిచేసే ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడు. గొట్టం మల్లయ్య నిష్పక్ష రాజకీయ ప్రజా ప్రతినిధిగా నే కాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి సేవా కార్యక్రమాలు చురుకుగా చేసేవాడు. గొట్టం మల్లయ్య పార్ట్ టైం రాజకీయ నేతగా కాకుండా నిత్యం ప్రజా సమస్యలపైనే దృష్టి సారించి ప్రజల ఇంటికి మరీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడంలో ముందుండేవాడు.గొట్టం మల్లయ్య ఓటమెరుగని రాజకీయ నేతగా గుర్తింపు పొందాడు. మాటలో నిక్కచ్చితనం మనసు మాత్రం వెన్నపూసల ఉండే గొట్టం మల్లయ్య జయంతిని పలువురు వేసుకుంటూ స్మరించుకుంటున్నారు.

